క్లుప్తంగా

నేడు బడ్డుకొండ
నామినేషన్

నెల్లిమర్ల రూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బడ్డుకొండ అప్పలనాయుడు గురువారం నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారని ఎంపీపీ అంబళ్ల సుధారాణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చనమళ్ల వెంకటరమణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉదయం 9 గంటలకు నెల్లిమర్ల చేరుకోవాలని కోరారు. భారీ ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని బడ్డుకొండ నామినేషన్ వేస్తారన్నారు.

వాటర్‌ప్లాంట్
పునఃప్రారంభం


వాటర్ ప్లాంట్‌ను పునఃప్రారంభిస్తున్న సర్పంచ్ రఘు, తదితరులు

పూసపాటిరేగ: మండలంలోని కొవ్వాడఅగ్రహారంలో పాడైన వాటర్ ప్లాంట్‌ను బాగుచేసి బుధవారం పునఃప్రారంభించారు. సర్పంచ్ కొట్ల రఘు తన సొంత నిధులు రూ. 2 లక్షలతో మరమ్మతులు చేయించారు. తాగునీటి ఇబ్బందులు తీర్చిన సర్పంచ్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భోగాపురం: మండలంలోని సవరవిల్లి, అమటాం రావివలస, దల్లిపేట, గూడెపువలస, బైరెడ్డిపాలెం, రెడ్డికంచేరు, రావాడ, జమ్మయ్యపేట, కవులవాడ, బసవపాలెం, తూడెం, చాకివలస పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు చేపట్టనున్న నేపథ్యంలో ఆయా గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విజయనగరం రూరల్ విద్యుత్‌శాఖ ఈఈ జి. సురేషబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీరాముడు చూపిన మార్గం అనుసరణీయం..

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు


విజయనగరం: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


విజయనగరం : అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న అవనాపు విక్రమ్


డెంకాడ: ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద ఉన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం

విజయనగరం: శ్రీరాముడు చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో బుధవారం నిర్వహించిన పలు వేడుకలలో ఆయన పాల్గొన్నారు. చిక్కాలవీధి రామ మందిరం, బాడివీధి కోదండరామాలయాల వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీరాముడు ధర్మ పాలనతో తన జీవితాన్ని మనందరికీ మార్గదర్శిగా చూపారన్నారు. కార్యక్రమాలలో స్థానిక కార్పొరేటర్లు గుజ్జల నారాయణరావు, రేగాన రూపాదేవి, వరహాచారి, డొంకాడ పద్మావతి, వెత్సా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అలాగే విజయనగరం, నెల్లిమర్ల నియోజకవర్గాల్లోని వివిధ రామాలయాల్లో జరిగిన కల్యాణోత్సవాల్లో వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జోనల్ ఇన్‌చార్జ్ అవనపు విక్రమ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట బోని రామారావు, మద్దిల అప్పలనాయుడు, ముని లక్ష్మణరావు, సాధు కృష్ణ, సంపత్ ఖాదర్, తదితరులున్నారు.

ఘనంగా..

భోగాపురం: మండల కేంద్రంలోని తోటవీధి రామాలయం, శివాలయాల్లో ప్రధానార్చకులు అరవెలపల్లి గురునాథస్వామి, రాధాకృష్ణ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా కోశాధికారి కందుల రఘుబాబు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమ్మూరు చినబాబు, ఆళ్ల ఉదయబాబు, కొమ్మూరు సుభోషణరావు, పుట్టుపు సత్తిబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా..

పూసపాటిరేగ: మండల కేంద్రమైన పూసపాటిరేగతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో సీతారాముల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. పూసపాటిరేగ పద్మశాలివీధి, కెళ్లవీధి, కుమిలి, గోవిందపురం ముక్తిదాం క్షేత్రం, గుంపాం, గోవిందపురం, పూసపాటిపాలెం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


భోగాపురం: తోటవీధిలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


పూసపాటిరేగ: పద్మశాలివీధిలో సీతారాముల కల్యాణం


విజయనగరం రూరల్: రాకోడులో సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


విజయనగరం రూరల్: శ్రీక్షేత్రమ్‌లో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు


పూసపాటిరేగ: కొవ్వాడఅగ్రహారంలో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు


నెల్లిమర్ల రూరల్: భరతనాట్యం చేసిన చిన్నారులను అభినందిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు


విజయనగరం టౌన్: బొబ్బాదిపేటలో శ్రీరామకల్యాణం నిర్వహిస్తున్న భక్తులు


విజయనగరం టౌన్: సింహాద్రినగర్‌లో అన్న సమారాధన

వైభవంగా..

డెంకాడ: ఏపీఎస్పీ బెటాలియన్ వద్ద ఉన్న వేంకటేశ్వర ఆలయంతో పాటు పలు గ్రామాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇదిలా ఉంటే పినతాడివాడ రామాలయంలో రూ. 20 చొప్పున టికెట్ వసూలు చేయడంపై గ్రామస్తులు మండిపడ్డారు.

పోటెత్తిన భక్తజనం..

విజయనగరం రూరల్: మండలంలోని కోరుకొండ, రాకోడు, జొన్నవలస, చెల్లూరు, కొండకరకాం, దుప్పాడ, సారిక, బియ్యాలపేట, మలిచర్ల, నారాయణపురం, తదితర గ్రామాల్లోని రామాలయాల్లో కల్యాణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామానారాయణంలో జరిగిన కార్యక్రమంలో ఎన్‌సీఎస్ ట్రస్టీలు నారాయణం శ్రీనివాస్, సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీక్షేత్రమ్‌లో శ్రీరామ నవమి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు చామర్తి శ్రీనివాసరమేష్ ఆచార్యులు, రమేష్ ఆచార్యులు, ధర్మకర్తలు దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా..

నెల్లిమర్ల రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. రామతీర్థం దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

అన్నసమారాధనలు...

విజయనగరం టౌన్: పట్టణంలోని సింహాద్రినగర్‌లో కొలువైన షిర్డీ సాయిబాబా ఆయంలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కరణం జనార్దనరావు దంపతులు కల్యాణం జరిపించారు. అనంతరం భారీఅన్న సమారాధన నిర్వహించారు. అలాగే బొబ్బాదిపేట, గుంకలాం, తదితర ప్రాంతాల్లో కూడా వేడుకలు జరిగాయి.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విజయనగరం క్రైమ్: పెట్రోల్ బంకుల్లో తరచూ జరిగే అగ్ని ప్రమాదాలపై జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు బుధవారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో ఉన్న పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న సిబ్బందికి, అదేవిధంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సహాయ అగ్నిమాపక అధికారి సోమేశ్వరరావు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విజయనగరం: పట్టణంలోని కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వెత్సా సత్యనారాయణమూర్తి, కార్యదర్శి విజ్జపు వెంకట శ్రీనివాసరావు, వజ్ఞపు కృష్ణారావు, ఏడుకొండలు, ఉపేంద్ర, తవ్వా మోహనరావు, మురళీకృష్ణ, మామిడిపాక జగన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రం వద్ద మజ్జిగ తాగుతున్న ప్రజలు